

పెద్దమాల్లారెడ్డి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీబీపేట్ మండల కేంద్రంలో..




రాజంపేటలో..

# జోరుగా కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం

- ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు
- మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఉప్పర్‌పల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



దోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

రాజంపేట్/బీబీపేట్/దోమకొండ/భిక్కనూర్, నవంబర్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి బీఆర్ఎస్ నాయకులు ఆదివారం గడప గడపకూ తిరిగి ముమ్మరం గా ప్రచారం చేశారు. రాజంపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులను కలుస్తూ ఇంటింటికీ తిరుగుతూ వృద్ధులు, మహిళలు, రైతులు, యువకులను కలిసి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుర్రాల రవి, గుర్రాల గంగాధర్, మహేశ్ పంతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీబీపేట్ మండలంలో..**

బీబీపేట్ మండల కేంద్రంతోపాటు మాందాపూర్, యాడారం, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, జనగామ, మల్కాపూర్, కోనాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**దోమకొండ మండలంలో..**

దోమకొండ మండల కేంద్రంతో పాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**భిక్కనూరు మండలంలో..**

భిక్కనూర్ మండల కేంద్రంతోపాటు కాచాపూర్, పెద్దమాల్లారెడ్డి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



మాందాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## దివ్యాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం

కామారెడ్డి, నవంబర్ 5 : కామారెడ్డి జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. 2023 సంవత్సరానికి గాను కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బాణాల నరేశ్‌రెడ్డి, కోశాధికారిగా చిందం సాయిలు, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం, భూమయ్య, జాయింట్ సెక్రటరీలుగా చౌకి రాజేందర్, మహ్మద్ అజ్జు, జాయింట్ సెక్రటరీలుగా శంకర్, లింగం, ముఖ్య సలహాదారులుగా పూర్ణచందర్, పోచాగౌడ్, కృష్ణమూర్తి శర్మ, లీగల్ అడ్వైజర్‌గా జంగం శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు ప్రమాణ స్వీకారం చేశారు.

## కంట్రోల్ రూంను సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 5 : కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మీడియా సర్టిఫికేషన్, మానిటరీ కమిటీ కంట్రోల్ రూంను కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆదివారం సందర్శించారు. ఓటర్ హెల్ప్‌లైన్, సీ.విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సోషల్ మీడియా, టీవీ చానళ్లు, దినపత్రికల్లో వచ్చిన ప్రకటనల వివరాలు అడిగారు. వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ అనుమతులు లేకుండా ఎలాంటి ప్రకటనలు వేయరాదని చెప్పారు. వేసిన పార్టీలు, అభ్యర్థులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులకు వాట్సాప్ నంబర్ 7901678854కు చేయవచ్చని సూచించారు. మెయిల్ ఐడీ complaintskmr@gmail.com ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సతీశ్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.



సర్టిఫికేషన్, మానిటరీ కమిటీ కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

## భూ ఆక్రమణ కేసులో ఒకరికి జైలు శిక్ష



నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

రాజంపేట్, నవంబర్ 5 : రాజంపేట మండలంలోని శేర్ శంకర్ తండా గ్రామంలో అటవీ భూమి ఆక్రమించిన కేసులో వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్వో రమేశ్ తెలిపారు. ఎఫ్ఆర్వో తెలిపిన వివరాల ప్రకారం.. రాజంపేట మండలంలోని శేర్ శంకర్ తండా గ్రామనికి చెందిన కాట్రోత్ గన్యా ట్రాక్టర్‌తో అటవీ భూమిని చదును చేసి ఆక్రమణకు పాల్పడ్డాడని తెలుసుకొని.. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ట్రాక్టర్‌తో సహా సదరు వ్యక్తిని అప్పగించినట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి కామారెడ్డి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. అటవీ భూములను ఎవరైన ఆక్రమణలకు పాల్పడినా, చెట్లను నరికివేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్వో తెలిపారు.